
నీళ్లు వృధా చెయ్యొద్దన్నారుగా?
ఒకే పంచా రెండు తువ్వాలు
గుడ్డలూ ఇవ్వండమ్మా...
తుడిచేస్తానూ..!
జయదేవ్

## జయదేవ్ కార్టూన్లు


నేను పెట్టే ప్రతి పోస్టుకీ
"హాహాహ" అని కామెంట్
చేస్తున్నారూ... ఏం
వేళాకోళంగా వుందా?
జయదేవ్




సాదా సీదాగా రజతోత్సవ సంవత్సరం దాటిపోదాం అనుకున్నా, ఓ ఆత్మీయ మిత్రుడి పట్టుదల కారణంగా రజతోత్సవ సంచికకు శ్రీకారం చుట్టక తప్పలేదు. ఒకసారి అంకురార్పణ జరిగిన తర్వాత ఆలోచనల పరిధి పెరిగి ఆ ప్రయత్నం వటుడింతై అన్న చందాన విస్తృతమైపోతోంది.

కేవలం కొన్ని ప్రముఖ రచనలను గుదిగుచ్చి తయారు చేయడం ఇలాంటి సందర్భాలలో పరిపాటి. అలా కాకుండా పాతికేళ్ల 'రచన' ప్రస్థానాన్ని సవివరంగా అవలోకనం చేయాలన్నది మా అభిలాష!

✪ ✪ ✪

ఈ పాతికేళ్లలో 'రచన'ను సుసంపన్నం చేసిన వారెందరెందరో ...... వారందర్నీ సూచనామాత్రంగానైనా పేరు పేరునా తలచుకోవడం మా విధి, విద్యుక్తధర్మం!

ఈ సంపుటిలో గత పాతికేళ్లలో అందించిన శీర్షికల నమూనాలు; కొన్ని విలక్షణ రచనలు; కథలు; కార్టూన్లు; రంగుల బొమ్మలు; మరిం కెన్నెన్నో విశేషాలు దర్శనమిస్తాయి. ఏతావాతా 294 సంచిక (1,224 రంగుల పేజీలతో కలిపి మొత్తం 30,440 పేజీలు)లలో ప్రచురింపబడిన రచనా సంపదను కేవలం 1600 వందల పేజీలలో చూపించబూనడం అసాధ్యమే అయినా కొంతలో కొంతయినా సాధ్యమనిపించేలా చేయగలమనుకుంటు న్నాము.

'రచన' ఎందరో నూతన రచయితలతో సహా రచయితలుగా రూపాంతరం చెందిన పాఠకులకు వేదిక అయింది. వారందరూ ఈనాటికీ సాహితీ సేవను కొనసాగిస్తున్నారు. అలాంటి వారి కథలూ తప్పక ఉంటాయి. ప్రత్యేక కారణాల నేపథ్యంలో ఎంపిక చేయబడిన కొందరు ప్రముఖుల కథలు కూడా ఉంటాయి.

ప్రారంభం నుంచీ 'రచన'తో మమేకమై విడదీయరాని అనుబంధమేర్పరచుకున్న ఇద్దరు ప్రముఖ రచయితల విపులమైన విశ్లేషణాత్మక వ్యాసాలు రెండు 'రచన' పాతికేళ్ల ప్రస్థానాన్ని సవివరంగా పరిచయం చేస్తాయి.

అలనాటి సాహితీ దిగ్గజాల సమూహ ఛాయాచిత్రాలు రెండు అదనపు ఆకర్షణ!

శ్రీపాద లాంటి సుప్రసిద్ధులైన కొందరు ప్రముఖ రచయితల అపురూప ఉత్తరాలు మరీ ప్రత్యేకం!

పద్దెనిమిదేళ్ల తర్వాత ఓ ప్రముఖ రచయిత రాసిన సరికొత్త కథ మరో విశేష ఆకర్షణ అయ్యే అవకాశం మెండుగా ఉంది.

ఎవరూ ఊహించలేని ఒక 'విశేష విభాగం' కూడా ఈ సంపుటిలో చోటుచేసుకోగలదనుకుంటున్నాము.

✪ ✪ ✪

స్కూలు పిల్లలు పరీక్షలకు ముందు పాఠాలన్నీ రివిజన్ చేసిన విధంగా పాతికేళ్ల 'రచన' సంచికలన్నింటినీ తీరుబడిగా, జాగ్రత్తగా తిరగేయడం జరిగింది. 2003కి ముందు (స్వంత కంప్యూటర్ లేని కారణంగా) సంచికల నుంచి రజతోత్సవ సంచికకు ఎంపిక చేసిన రచనలను టైప్‌సెట్టింగ్ చేయించే కార్యక్రమం నడుస్తోంది. అలాగే వాటికి సంబంధించిన చిత్రాలను స్కాన్ చేయడం కూడా జరుగుతోంది. సంపుటి తయారీలో జాప్యానికి ఈ పనులు ముఖ్య కారణం.

✪ ✪ ✪

**పునర్నిర్వచించుకున్న ప్రణాళిక ప్రకారం ఇప్పటికి సంపుటి తయారీలో 52% పని పూర్తయింది.**

**ప్రతీ నెలా ఈ శాతం వివరం ప్రకటించగలము.**

**ఏ విధమైన రాజీ పడకుండా వీలైనంత త్వరగా 'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'ని తయారించి రచనాభిమానులకు అందజేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేయడం జరుగుతోందని మనవి!**

**పాతికేళ్ల 'రచన' కృషికి దర్పణం పట్టడం మా వంతు!**

**ఒక పత్రిక రజతోత్సవ సంపుటి ఇలా కూడా ఉంటుందా అన్న చందాన ఆశ్చర్యపోవడం మీ వంతు!**

సంపుటి : 17
సంచిక : 5
ఆగస్టు : 2017

# రచన ఇంటింటిపత్రిక

303

పేజీలు : 100
వెల : రు. 30/-

ముఖచిత్రం :: అష్టవిధ నాయికలు - 8. అభిసారిక :: చిత్రకారుడు : బాపు

చిరునామా : 1-9-286/2/P; "యద్దనపూడివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర);
హైదరాబాద్ - 500 044 :: ఫోన్ : 040 - 2707 1500
ఇ-మెయిల్ : రచనపత్రిక@జిమెయిల్.కామ్ :: దర్శించండి : డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు.రచన.నెట్

కథ-కమామీషూ

సంపాదకీయం 5

## 'బాపు స్మరణీయం'

పేజీలు : 96 – 98

✪ అభిసారిక : దేవులపల్లి కృష్ణశాస్త్రి : పఠాభి

## సీరియల్ రచనలు

గగనానికి ఇలకూ బహుదూరం – వసుంధర 11
డింకనేష్ – కవన శర్మ 31

## శీర్షికలు

కిరణ్‌ప్రభ కవిత – కరుణాకర్ రేఖాచిత్రం 7
పజిలింగ్ పజిల్ – 303 – నిర్వహణ : సుధామ 8
సాహితీ వైద్యం – వసుంధర 74
ఫేమిలీ ఆల్బమ్ – మల్లాది వెంకట కృష్ణమూర్తి 82
ఉత్తరరచన 91

## కథలు

కథాపీఠం కథ ... అలారం – 'సింహగిరి' 22
టీ కప్పులో... – కె.వి.ఎస్.డి. శశికాంత్ 26
సరికొత్త రచయిత కథావాహిని : మంగమ్మత్త కథలు
భువన విజయం – దీపక్ కుమార్ రెబ్బాప్రగడ 41
మరో ప్రపంచం – అనిల్ ఎస్. రాయల్ 45
తారుమారు – డి. కామేశ్వరి 52
మనసుకు రంగులు – యమున చింతలపాటి 58
ఈ నెల ప్రత్యేక బహుమతి పొందిన కథ ...
సాహిత్యం వర్ధిల్లాలి! – ఎమ్. రమేష్ కుమార్ 64
సాయం – అనామకుడు 70

## కార్టూన్లు

జయదేవ్ : 2
అర్జున్ : 60 : 62 : 81

వచ్చే సంచికలో ... ప్రత్యేక రచన : ఇంద్రగంటి జానకీబాల
కథకులు : నాగేంద్ర కాశి : తిరుమలశ్రీ : కృష్ణవేణి తదితరులు

ది వ్యూస్, ఒపీనియన్స్ ఎక్స్‌ప్రెస్‌డ్ అండ్ స్టేట్‌మెంట్స్ మేడ్ బై ది రైటర్స్, ఆథర్స్ అండ్ రీడర్స్ నీడ్ నాట్ నెససరిలీ బి దోస్ ఆఫ్ ది ఎడిటర్ అండ్ మేనేజిమెంట్ ఆఫ్ రచన ఇంటింటి పత్రిక. ఆల్ డిస్ప్యూట్స్ విల్ కమ్ అండర్ ది ఎక్స్‌క్లూజివ్ జ్యూరిస్‌డిక్షన్ ఆఫ్ రెస్‌పెక్టివ్ కోర్ట్స్ అండ్ ఫోరమ్స్ సిట్యుయేటెడ్ ఇన్ హైదరాబాద్ సిటీ ఓన్లీ.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



రచయితలచే నిర్వహింపబడుతున్న ఏకైక పత్రిక!

**'రచన' కార్యాలయం**

**చిరునామా**
1-9-286/2/పి : విద్యానగర్
(రాంనగర్ గుండు దగ్గిర)
హైదరాబాద్ -500 044
ఫోన్ : 040 - 2707 1500

*సంపాదకుడు*
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**
*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'

# సంపాదకీయం

**ఇండియా పోస్టు వారి లీలలు :** భారత దేశంలో ప్రచురింపబడిన ప్రతి ఒక్క పత్రిక, పుస్తకం – ఢిల్లీ, ముంబయ్, కోల్‌కటా, చెన్నయ్‌లలో ఉన్న నాలుగు జాతీయ గ్రంథాలయాలకు ఒక్కో కాపీ చొప్పున ఉచితంగా పంపాలన్నది చట్టబద్ధమైన విధాయకం! అలా నియమబద్ధంగా అందరూ పంపరన్నది పచ్చి నిజం! మేము మాత్రం 'రచన'తో పాటుగా 'వాహిని' తరపున ప్రచురింపబడిన అన్ని పుస్తకాలనూ విధిగా, క్రమబద్ధంగా ఎప్పటికప్పుడు పంపిస్తూ వస్తున్నాము ఈ పాతికేళ్లుగా.

అలాంటిది 17–7–2017న కోల్‌కటా జాతీయ గ్రంథాలయం నుంచి ఓ ఉత్తరం అందింది – ఈ క్రింది 'రచన' సంచికలు వారికి అందని కారణంగా వెంటనే పంపమని :

జనవరి, ఆగస్టు – 2008 ; ఏప్రిల్ – 2009 మరియు 2010 ; మే, 2012 ; నవంబరు, డిసెంబరు – 2013 ; అక్టోబరు, నవంబరు – 2014 ; డిసెంబరు – 2015 ; జనవరి, మార్చి, మే, ఆగస్టు, అక్టోబరు, నవంబరు – 2016.

తొమ్మిదేళ్ల నుంచీ అందని పత్రికల గురించి ఇప్పుడు రాయడం గురించి ప్రక్కన పెడితే, 2008 నుంచి 2015 దాకా అడపాదడపా చేరకపోవడం జరిగింది కానీ 2016లో ఏకంగా ఆరు సంచికలు చేరకపోవడం... గత ఏడాదిగా ఇండియా పోస్టు వారి లీలల గురించి మేము అప్పుడప్పుడూ రాస్తున్న విషయాలు కరుడు గట్టిన కఠిన వాస్తవాలేనన్నది అవగతమౌతోంది గదా! సంస్థలు నడిపే పత్రికలకిది చాలా చిన్న విషయమే కావచ్చు కానీ, వ్యక్తులు నడిపే పత్రికలకిది చాలా పెద్ద సమస్యే!

ఆ కారణంగానే ఏం చేయాలన్నదాని మీద గుంపిజంపీలు పడుతున్నాము. అందులో భాగంగానే సరికొత్త ప్రణాళికకు ఏ రూపాన్నివ్వాలా అని కొట్టుమిట్టాడుతున్నాము.

అన్నట్లు ఈ సంచికలోని 'ఉత్తరరచన'లో ప్రచురింపబడిన *'మురుగు కాలవలో ఉత్తరాలు దొరికాయ్...!'* అన్న పత్రికావార్త మనం ఎలాంటి పరిస్థితులతో రాజీ పడుతూ జీవిస్తున్నామో చెప్పకనే చెప్తోంది.

**చందాదారుల చందాకాలపరిమితి :**

చందాదారుల కాలపరిమితిని ఒక పద్ధతిలో క్రమబద్ధీకరించడానికై రు. 450/– పంపమని గత మూడు సంచికలలో విజ్ఞప్తి చేస్తూ వస్తున్నాము. చాలామంది స్పందించగా ఇంకా 167మంది నుంచి స్పందన లేదు. వారందరూ కూడా వీలైనంత త్వరగా తగు చర్య తీసుకోగలరని ఆశిస్తున్నాము.

**రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి :**

ఈ మధ్య తొలినాటి చందాదారులైన సి.ఎస్.ఆర్. ఆంజనేయులుగారు ఫోన్‌లో మాట్లాడుతున్నప్పుడు, 'ఇప్పుడేం చేస్తున్నారు?' అని అడిగితే, 'బ్యాంకు నుంచి స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన తర్వాత నా కిష్టమైన పనులు చేసుకుంటూ, సినిమాలు చూస్తూ ఏ బాదరబందీ లేకుండా హాయిగా కాలం గడుపుతున్నాను' అని జవాబిచ్చేరు. అలా ఉండగలగడం ఆయన అదృష్టం అనిపించింది.

మనం చేసే పని మనకు నచ్చి మన అంతరాత్మకు సమాధానం చెప్పుకోగలిగితే చాలు... అందరికీ నచ్చేటట్లు చేయాలంటే మన జీవితకాలమంతా వెచ్చించినా సరిపోదు.

ఆ కారణంగానే *'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'* పనులు మాకు నచ్చిన రీతిలో చేయాలనుకున్న కారణంగా చాలా జాప్యం జరుగుతూ వస్తోంది. అందరికీ కాకపోయినా అత్యధికులకు నచ్చగలదనే ఆశావహ దృక్పథంతో ముందుకు సాగుతున్నాము.

భవిష్యత్తు మీది నమ్మకం ఎంతటి శక్తినైనా ఇస్తుంది... కానీ వాస్తవ పరిస్థితుల్ని కూడా గణనలోకి తీసుకోక తప్పదు గదా!

**303**

ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 2. | కాశీభట్ల వేణుగోపాల్ కథలు | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 3. | కథామహల్ - 2002 | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 4. | కలకాలం నిలిచేది | తటవర్తి రామచంద్రరావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 5. | దిగంతం *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 6. | మంచుపూవు *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 7. | చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 8. | హంసగీతం *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 9. | ఈతరం స్త్రీ *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 10. | కథావాహిని - 2003 | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 11. | తపన *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 12. | శ్రీరాముని దయచేతను.. *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 13. | కథావాహిని - 2004 | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 14. | కథావాహిని - 2005 | 30 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 15. | 'రచన' అనువాద కథలు | 30 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 16. | 'రచన' అనువాద నవలలు | ముగ్గురు రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 17. | సాలెగూడు www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 18. | కథాప్రహేళిక కథలు | వివిన మూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 19. | ఔనా...! *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 20. | చంద్ర కార్టూన్లు | చంద్ర | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 21. | విలువల వెల ఎంత? | ఎలక్ట్రాన్ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 22. | వీరవిక్రమార్కము (అను) బొమ్మలు చెప్పిన కథలు | పాలెపు బుచ్చిరాజు | . . . | రు. 80-00 | రు.70-00 |
| 23. | కథావాహిని - 2007 | 26 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 24. | కథావాహిని - 2008 | 24 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 25. | అందేవ్ కథలు | అందే గోపాలకృష్ణమూర్తి | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 26. | కథావాహిని - 2009 | 36 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 27. | బంగారు రోజులు *(నవల)* | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 28. | మా కుటుంబం *(హాస్యరచనా తోరణం)* | కవనశర్మ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 29. | కోతి రాతలు *(ఇకిలింపుల హాస్య కదంబం)* | కవనశర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 30. | కథావాహిని - 2010 | 28 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 33. | తెలుగు కవుల అపరాధాలు | ఇంద్రగంటి శ్రీకాంతశర్మ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 34. | ఒకే ఒక్క మిథునం *(1/4 డెమిసైజు)(10 కాపీలు)* | శ్రీరమణ | . . . | రు. 600-00 | రు. 500-00 |
| 35. | కథావాహిని - 2012 | 22 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 36. | కుజుడి కోసం *(నాలుగో సహస్రాబ్ది నవల)* | డా. చిత్తర్వు మధు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 37. | మన ప్రాచీన చరిత్ర - ఒక కొత్త చూపు | కవన శర్మ | . . . | రు. 70-00 | రు. 60-00 |
| 38. | హంతకత్రయం *(నాలుగు నవలలు)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 39. | రామకాండం *(1/4 డెమి సైజు)* | కవన శర్మ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 40. | అజ్ఞాత శత్రువు *(నాలుగు నవలలు)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 41. | తోడు *(మూడు నవలలు)* | అక్కినపల్లి సుబ్బారావు | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 42. | కథావాహిని - 2013 | 23 మంది రచయితలు | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 43. | శత్రుదేవోభవ | వసుంధర | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 44. | బీనాదేవీయం | బీనాదేవి | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 45. | డిటెక్టివ్ వెంకన్న కథలు | వసుంధర | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 46. | డిటెక్టివ్ వెంకన్న పరిశోధనలు | వసుంధర | . . . | రు. 200-00 | రు. 180-00 |
| 47. | బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు | కవన శర్మ | . . . | రు. 240-00 | రు. 220-00 |

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్ముకు తోడు రిజిష్టర్డు పోస్టు ఖర్చు నిమిత్తం రూ.17/- అదనంగా జతచేసి ఎమ్.ఓ/మల్టిసిటీ చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి కోరిన పుస్తకాలను రిజిష్టర్డు పోస్టులో పంపగలము. వి.పి.పి. పద్ధతి మనుగడలో లేదు.

*డిమాండ్ డ్రాఫ్ట్ 'ఎమ్/ఎస్. వాహిని బుక్స్' పేరిట*

*'హైదరాబాదు'లో చెల్లింపబడే విధంగా పంపాలి.*

# కిరణ్ ప్రభ   చిటారు కొమ్మ చిరునామా

అముద్రిత (2006) కవితా సంపుటి (కవితా సంపుటి)

రేఖాచిత్రం



## జ్ఞాపకాల వల

నీ జ్ఞాపకాల్లో
నేనొదిగినప్పుడు -
జనారణ్యంలో ఉన్నా
ఒంటరి తనం అనిపిస్తుంది!
ఏకాంతంలో ఉన్నా
విశ్వఘోష వినిపిస్తుంది..!!

*(జనవరి 1994)*

# ఉత్తర రచన

నా 'రచన' చందా 2018 సంవత్సరానికి పొడిగింపు నిమిత్తంగా రు. 450/-కి చెక్కు పంపిస్తున్నాను. గడువు ముగిసేలోపు మీకు చేరుతుందని భావిస్తాను (పోస్టలు వారి దయతో). ఎండల వల్ల విసుగుతో జాప్యం చేయవలసి వచ్చింది. మరో మాట - సంతకాలు మారడంతో ప్రతీసారీ బ్యాంక్ వాళ్లతో తంటా వస్తోంది. నా చెక్ నిరాకరిస్తే తెలియజేయగలరు, దయతో.

'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'ని ఎప్పుడెప్పుడు వీక్షిస్తామని ఆత్రుత నానాటికీ పెరుగుతోంది. మీ కష్టం ముందు మా ఆరాటం ఏమాత్రంలెండి!

- సిద్దాబత్తుల సుభాషిణి (హైదరాబాదు)

*(ఎండల విసుగు మాకూ తప్పలేదు. అందుకే జూన్ నెలలో పనులు నత్త నడక నడిచేయి. బ్యాంకు సంతకాలు ఒక ప్రహసనం అయింది. చెక్కు తిరిగొచ్చినప్పుడల్లా ప్రతిసారీ రు.115/- నుంచి రు.235/- దాకా మా అకౌంట్‌లో కోత విధిస్తున్నారు. చెక్కు పంపిన వారికి కూడా ఇదే అనుభవం అయి ఉండాలి. బ్యాంకుల అదనపు ఆదాయానికి ఇది మరో మార్గంగా మారింది కాబోలు! - సం॥)*

ఇందువెంట రు.450/- డి.డి. జతచేయడం జరిగినది.

గత 25 సంవత్సరాలుగా (రమారమి) మీతో సాధారణ పాఠకునిగా ప్రయాణం చేస్తున్నాను. ఎందుకనో 'రచన' నన్ను వదలడం లేదు... అలానే నేను కూడా! ఒకరకమైన ఆత్మీయ బంధం! మానసిక ఆరోగ్యానికి 'రచన' చాలా అవసరం కూడా! మీరు 75 సం॥ వయస్సులో కూడా ఇంత కష్టపడుతుంటే మాలాంటి వారు ఎంతో అదృష్టం చేసుకున్నట్లే!

- ఎ. రామానంద (తిరుచానూరు)

*(చర్వితచరణమే అయినా మరోసారి చెప్పక తప్పదు... సాధారణ పాఠకులే 'రచన'కు కొండంత అండ అన్నది మా నమ్మిక. మీకే కాదు నాకు కూడా 'రచన' ఒక వ్యసనం అయి కూచున్నది. 'రచన' పని ప్రతిరోజూ కొన్ని గంటలయినా చేయకపోతే మాదకద్రవ్యాలు తీసుకోని వారికి కలిగేటంత అసహనం లాంటిది కలుగుతుంది. అన్నట్లు మీరు నా వయసు ఒక ఏడాది పెంచేసిన కారణంగా దాని గురించి కూడా పరిగణనలోకి తీసుకుంటూ సరికొత్త ప్రణాళిక రచించాలన్న మా ఆలోచన సవ్యరీతిలోనే సాగుతోందనుకుంటున్నాము. భవదీయుడు ఈ నెలలోనే 74వ సంవత్సరంలోకి ప్రవేశించడం జరిగింది. - శాయి)*

'పింగళుడికి దొరికినట్లుగా మాకూ ఓ పద్మపాదుడు (ఉత్తర రచనలోనే, జూలై) దొరికినట్లుగా...' అన్న వాక్యాలు గత కాలంలోకి తీసుకు వెళ్లాయి. పద్మపాదుడిని మళ్లీ కలిసినపుడు 'ఏనాటి పద్మపాదుడు, ఇక్కడ...' అని పింగళుడు ఆశ్చర్యపోతాడు. 'చందమామ' మళ్లీ బ్రతికి వస్తుందని సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నాను... కృతజ్ఞతలు!

- డి.ఎస్. శంకర్ (వక్కలంక)

*(మల్లీశ్వరి, బంగారు పాప, మాయాబజార్, సీతా కళ్యాణం లాంటి చిత్రరాజాలు మరలా సృజించబడిన నాడు మాత్రమే మీ ఎదురు చూపులు ఫలిస్తాయన్నది మా నమ్మకం! - సం॥)*

జూన్, 2017 సంచికలోని అత్తలూరి విజయలక్ష్మిగారి 'మట్టిపరిమళం' కథ చదివిన తరువాత...

ఆ అనుభూతిలోంచి వెంటనే బయటకు రావడం ఇష్టంలేక ఆ రోజు మరే కథా చదవలేదు.

- కోనే నాగ వెంకట ఆంజనేయులు (విశాఖ)

*(మీలో మంచి రచయితే కాక మంచి పాఠకుడు కూడా ఉన్నాడన్న విషయం చెప్పకనే చెప్పారు. అలాంటి అనిర్వచనీయ అనుభూతి పొందగలగడం మీ అదృష్టం! - సం॥)*

నేను నిన్ననే మలేసియా నుంచి తిరిగి వచ్చాను. వెళ్ళే ముందు మీకు ఒక 'ఈమెయిల్'లో ఆ ప్రయాణం గురించి వ్రాస్తూ, మే, జూన్ నెలల 'రచన'లు పంపద్దు, నేను వచ్చింతరువాత చూసుకొందాం అని వ్రాశాను. కాని నేను యింటికి వచ్చింతరువాత, నాకు మీ చందా వివరాలతో వ్రాసిన వుత్తరంతో పాటుగ జూన్ నెల 'రచన' చూసాను. మే నెల, జూలై నెల 'రచన'లు మాత్రం రాలేదు. కావున అవి పంపించగలరు.

ఇందుతో రు. 700/-కి ఒక చెక్కు చందా పరంగ పంపిస్తున్నాను. నా సబ్ కోడ్ నెం. 3525.

ఇక రెండో చెక్కు సంగతి... మీ జూన్ నెల 'రచన' చివరి అట్ట మీద, రజతోత్సవ సంచిక వివరాలు చదివి, అది 4 భాగాలుగ, దాదాపు 1200 పేజీలతో, 5 కెజిల బరువుతో రానున్నదని తెలిసి ఆశ్చర్యపోయాను.

ఇంత బృహత్తర కార్యక్రమం చేపట్టి, దానిని నిర్వహించటానికి మీరు పడుతున్న తాపత్రయాన్ని చూసి, నా పాత రు.1,116/- ఏపాటిదో గ్రహించి, దాన్ని విలువకట్టలేనిదిగా భావించి, ఇంకొక రు.4,000/- చెక్కు పంపిస్తున్నాను, వుడతా భక్తిగ. దానిని స్వీకరించ ప్రార్థన!

- కె.ఎ. రాజు (హైదరాబాదు)

*(మీ ఉత్తరం అందిన మరునాటి వుదయాన్నే మీకు అందని రెండు నెలల సంచికలూ పోస్టు చేయడం జరిగింది. ఆ తర్వాత మీ ఈమెయిల్ చూడ్డం, మీకు జూలై*

*11-07-2017*

*'ఈనాడు' దినపత్రిక (హనుమకొండ ఎడిషన్)లో చివరి పేజీలో ప్రచురింప బడిన వార్త ఇది.*

*'రచన' చందాదారు శ్రీమతి పి. వాణిగారు (హ'కొండ) ఈ నెల 12వ తేదీన ఫోన్ చేసి జూలై నెల సంచిక ఇంకా చేరలేదంటూ ఈ వార్త గురించి చెప్పారు. 'కొరియర్‌లో పంపండి... ఆ ఖరీదు భరిస్తాను' అనీ అన్నారు. ఈ విధంగా ఇదివరలో చాలామంది అడగడం, మేము కొందరికి మాత్రమే అలా కొరియర్‌లో పంపడం సాధ్యం కాని పని అని చెబుతూ రావడం జరిగింది.*

## మురుగు కాలువలో ఉత్తరాలు దొరికాయ్..!



కాలువలోంచి ఉత్తరాలు తీసి చూపుతున్న స్థానికుడు

వరంగల్, న్యూస్‌టుడే: జనానికి చేరాల్సిన తపాలాశాఖ ఉత్తరాలు మురుగు కాలువలో తేలిన ఘటన ఇది. వరంగల్ రైల్వేస్టేషన్‌కు సమీపంలోని కింది వంతెన వద్ద ప్రధాన మురుగు కాలువలో సోమవారం సాయంత్రం పలు ఉత్తరాలు, కవర్లు ప్రత్యక్షమయ్యాయి. సంపత్ అనే స్థానిక వ్యక్తి వీటిని చూసి మురుగునీటిలో కొట్టుకుపోతున్న ఉత్తరాలను కాలువలోకి దిగి బయటకు తీశారు. వాటిపై వడ్డేపల్లి తపాలాశాఖ ముద్ర ఉంది. ఆంధ్రాబ్యాంకుతోపాటు పలు ఆర్థిక, పొదుపు సంస్థలకు చెందిన ముఖ్యమైన ఉత్తరాలు, కవర్లు ఉన్నాయి. గత కొన్ని నెలలుగా గుర్తు తెలియని ఓ వ్యక్తి ఉత్తరాలను కాలువలో పడేస్తున్నట్లు స్థానికులు చెప్పారు. ఈ విషయంపై వరంగల్ ప్రధాన తపాలా కార్యాలయం సూపరింటెండెంట్ నర్సింహరాజును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా తపాలా ఇన్‌స్పెక్టర్లను సంఘటన స్థలానికి పంపించి ఉత్తరాలు, కవర్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. వాటిని కాలువలో ఎవరు పడేశారో విచారణ నిర్వహించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

*పూర్వపు రోజుల్లో అధ్వాన్నపు పనులను మునిసిపాలిటీ పనులనే వారన్న విషయం అందరికీ తెలిసిందే కదా! ఇప్పుడు ఘనత వహించిన ఇండియా పోస్టు కూడా ఆ కోవకి చెందినదైపోయింది మరి! 'రచన' అందకపోతే మీ వూరి మురిక్కాలవలో వెతకే ప్రయత్నం మాత్రం చేయకండి. ఎప్పట్లా మరో కాపీ పంపుతాము. 2018 నుంచీ ఇలాంటి ఫిర్యాదు చేయడానికి పాఠకులు ఇబ్బందిపడే పరిస్థితి రాదనుకుంటున్నాము. – సం॥*

*సంచిక పోస్టు చేయబడిన 11 రోజుల పిదప అందిందని తెలుసుకోవడం జరిగింది. అందుకే ఇండియా పోస్టు వారి లీలలు అంటుంటాను. ఎవరమూ ఏమీ చేయలేని స్థితి!*

*మీరు పంపిన మరో విడత సొమ్ము అందుకోవడం చాలా ఇబ్బందికరంగా అనిపించింది. అయినా మిమ్మల్ని నొప్పించడం ఇష్టంలేక వూరకుండిపోయేను.*

*మీలాగే విశాఖ నుండి సుబ్బు వుండమాటిగారు, చెన్నయ్ నుంచి వి. వసుంధర కృష్ణమూర్తిగారు కూడా రెండోమారు సొమ్ము పంపేరు, వద్దన్నా వినకుండా. వారిద్దరి ఉత్తరాలూ ఆంగ్లంలో ఉన్న కారణంగా ప్రచురించలేక పోయేము... ఇండియా పోస్టు వారికి వెరచి. సమయం చూసుకుని వాటిని అందరికీ అందుబాటులోకి తేవాలనే అనుకుంటున్నాము. చూదాం! – సం॥*

చాలా రోజుల తర్వాత 'రచన'లో వెలువడిన కథల గురించి అభిప్రాయాన్ని వెలిబుచ్చే ప్రయత్నమిది.

'భువన విజయం' : దీపక్ కుమార్ రెబ్బాప్రగడ ఈ కథని ఎంత అలవోకగా రాశారో కదా అనిపించింది. శ్రీధర్, భువన – ఈ రెండు పాత్రలనీ, చదువుతున్నవాళ్ళకి ఎప్పట్నుంచో పరిచయమున్న మనుషుల్లా అనిపించేలా మలిచిన తీరు చాలా బావుంది. మధ్యతరగతి మనస్తత్వాలని ఎంతో సహజంగా, సందేహించకుండా 'యాక్సెప్ట్' చెయ్యగలిగేలా చిత్రించారు. ఎంతో పూనికగా పొదుపుని ప్రాక్టీస్ చేస్తున్న భువన మనసుని ఒక్కసారిగా తిప్పేయడం తప్ప, మంగమ్మత్త పాత్రకి, కథ టైటిల్‌లో చేర్చాల్సినంత ప్రాముఖ్యత లేదేమో అనిపించింది. 'మావాడు నీకేమీ చేయించలేదా?' అని ఆవిడ అన్న ఒక్కమాటనీ అంతగా పట్టించుకోవడానికి తగినంత గ్రౌండ్‌ని సృష్టించలేదేమో అని మరో సందేహం. అదలావుంచితే, ఆ వొక్క మాటా భువన మనసుని, తద్వారా కథనీ మలుపు తిప్పిన వైనం చాలా చక్కగా వుంది. దీపక్ కుమార్‌గారి నుంచి ఇలాంటి సజీవ చిత్రాలు మరిన్ని ఆశించవచ్చునిపిస్తుంది. ఆయనకి హృదయపూర్వకమైన ధన్యవాదాలు.

'పరిమళపు అర' : కథలకన్నా వాస్తవాలే యెక్కువ నాటకీయంగా ఉంటాయంటారు. నాదెళ్ళ అనూరాధగారి ఈ కథలో కూడా పాత్రల చిత్రణ బాగుంది. వృద్ధాప్యంలోకి చేరుకున్న వారిని సాధారణంగా ఆవరించే నైరాశ్యతనీ, దాన్ని దూరం చేయడానికి, ఆప్యాయత రంగరించిన అయినవాళ్ళ సాంగత్యమే చక్కటి చిట్కాలా పనిచేస్తుందని ప్రదర్శించిన సన్నివేశాలతో కూర్చిన ఈ కథలో, సందేశం ఉదాత్తంగా వున్నప్పటికీ, కథ నడుస్తున్న తీరుని అర్థం చేసుకోవడానికి అప్పుడప్పుడూ ప్రత్యేకంగా చదవవలసిన అవసరం కనిపించింది. అనూరాధగారికి అభినందనలు!

హృద్యంగా వున్న ఈ రెండు కథాచిత్రాలనీ అందించిన 'రచన'కి, మనసారా కృతజ్ఞతలు చెప్పాల్సిందే!

– ఎస్.ఆర్. బందా (కొత్త ఢిల్లీ) ✪

## ముఖ్య ప్రకటన!... చందాదారులకు సరికొత్త ప్రణాళిక!

ఈ మధ్య కొన్ని నెలలుగా 'రచన' పంపబడే కవరు మీద చందాదారుల చిరునామాతో బాటుగా సబ్‌కోడ్ నెం., చందా ఏ సంచికతో ముగుస్తుందోనన్న వివరాలు ఇవ్వలేకపోతున్నాము.

ఆ కారణంగా చాలామంది చందా కాలపరిమితిని పొడిగించుకోవడంలో ఇబ్బంది పడుతున్నారు.

అలాంటి వారు తరచుగా వివరాలు అడగడం, మేము చెప్పడం జరుగుతూ వస్తోంది.

*ఈ పరిస్థితికి దారితీసిన కారణాలు రచనాభిమానులకు విదితమే గదా!*

ఈ ఇబ్బందిని అధిగమించడానికి సరికొత్త ప్రణాళికను తయారు చేస్తున్నాము. దాని ప్రకారం చందాదారులు ఎలాంటి ఇబ్బందీ పడకుండా భవిష్యత్తులో ప్రతీ ఏడాదీ జనవరి నెలలో రొటీన్‌గా సొమ్ము పంపే వెసులుబాటు కలుగజేయడమే ఈ ప్రణాళిక ముఖ్య లక్ష్యం! ***అందులో భాగంగా –***

✪ **ఈ క్రింద పేర్కొన్న చందాదారుల కాలపరిమితి ఇప్పటికింకా పూర్తి కాలేదు.**
***కానీ రాబోయే 12 నెలల్లో పూర్తవుతుంది.***

కొత్త ప్రణాళిక అమలు కోసం, వీరందరూ కేవలం **రు. 450/–** మాత్రమే *(జూన్ 20, 2017 లోపల)* పంపమని కోరడం జరిగింది. కొంతమంది స్పందించినా ఇంకా 163 మంది స్పందించాల్సి ఉంది. వారు జాబితాలో తమ పేరును గమనించి ఉండలేదనుకుంటున్నాము. అందుకే మరోసారి అలా సొమ్ము పంపాల్సిన వారి పేర్లు ఇస్తున్నాము.

సబ్‌కోడ్ నెం. గుర్తులేని వారికి ఈ జాబితాలో పేరు వెతుక్కోవడం అన్నది శ్రమతో కూడుకున్న పనే అయినా దయచేసి కొంచెం ఎక్కువ ఓపిక కొనితెచ్చుకోగలరు!

✪ *ఇప్పటికే చందాకాలపరిమితి పొడిగింపుకై వ్యక్తిగతంగా కొన్ని వందల మందికి రాసిన ఉత్తరాలు అందుకున్న వారి పేర్లు ఈ జాబితాలో లేవు. వారు కూడా వెంటనే స్పందించి రు. 700/–* మాత్రమే *(జూన్ 20, 2017 లోపల)* పంపి ఎప్పటిలా తమ సహకారాన్ని అందించవలసిందిగా గత రెండు సంచికలలో కోరాము. ఇప్పటికీ ఇంకా కొందరు పంపుతూనే ఉన్నారు. బకాయి ఉన్న మిగిలిన 139 మంది కూడా పంపుతారన్నది మా నమ్మకం! చందా కాలపరిమితి పొడిగించుకోని వారి గురించి త్వరలో సమయోచిత నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

✪ మీరు ఈ ప్రకటనకు స్పందించేటప్పుడు మీ ఫోన్ నెం. తప్పనిసరిగా తెలియజేయగలరు.

✪ *ఈ ప్రకటనకు సకాలంలో స్పందించిన వారికి మాత్రమే 2018లో 'రచన' అందుతుంది.*

✪ *స్పందించని వారికి మా దగ్గిర మిగులుగా ఉన్న వారి సొమ్మును చెక్కు ద్వారా వాపసు చేయడం జరుగుతుంది.*

✪ **సరికొత్త ప్రణాళిక వివరాలను అతి త్వరలో ప్రకటించగలము.**

0081 : ఎన్. రమణమూర్తి (శ్రీకాకుళం)
0259 : ఎస్.పి.శైలజ (చెన్నయ్)
0452 : సి. రామచంద్రరావు (హైదరాబాద్)
0900 : పి. నాగేశ్వరరావు (ముంబయ్)
1182 : ఎ. గోపీనాథరావు (విజయనగరం)
1268 : ఎమ్.బి. రాజు (సికింద్రాబాద్)
1288 : సి. పూర్ణచంద్రరావు (హైదరాబాద్)
1356 : డి. కామేశ్వరి (హైదరాబాద్)
1366 : లక్ష్మి జూపూడి (హైదరాబాద్)
1379 : ఎ.శ్రీనివాసరావు (విశాఖ)
1408 : అక్షర స్కూల్ (కాకినాడ)
1485 : జి.ఎ. మంగాదేవి (హైదరాబాద్)
1564 : ఎస్.జె. కుమార్ (జెంషెడ్‌పూర్)
1609 : పి. సరోజాదేవి (బెంగుళూరు)
1610 : కె. నీరజ (సికింద్రాబాద్)
1641 : అవ్వా విజయలక్ష్మి (మచిలీపట్నం)
1643 : ఎన్. శ్రీధర్ (హైదరాబాద్)
1675 : బి.ఎస్. షెట్టి (హైదరాబాద్)
1755 : జి.ఆర్.ఎల్. నారాయణ (విశాఖ)
1783 : ఎం. శంకరన్ (చెన్నయ్)
1822 : ఎం.వి. జానకిరాం (హైదరాబాద్)
1839 : ఎమ్. కుసుమ (న్యూ ఢిల్లీ)
1864 : ఎన్.సి.ఎస్. సుధారాణి (డొంబివిలి)
1871 : మాంటిస్సోరి స్కూల్ (కర్నూలు)

1891 : నాయుని కృష్ణమూర్తి (చౌడేపల్లి)
1951 : కె.వి.వి.ఎల్. అన్నపూర్ణ (హైదారాబాద్)
1967 : డి.ఎస్.ఆర్. ప్రసాద్ (సికిందరాబాద్)
2031 : టి. రాజేశ్వరి (విశాఖ)
2158 : పి.ఎల్.కె. శాస్త్రి (నవీ ముంబయ్)
2206 : కె.యఎస్. దేవి (మొహిత్ నగర్)
2210 : తాండ్యాల రామచందర్ (చెన్నూరు)
2216 : కె. బాలకృష్ణ (హైదరాబాద్)
2229 : లక్ష్మి. హెచ్ (హైదరాబాద్)
2235 : ఎస్. వైదేహి (భువనేశ్వర్)
2286 : ఎస్.వి. చలం (న్యూ ఢిల్లీ)
2354 : ఆర్.ఎ. శాస్త్రి (హైదరాబాద్)
2420 : ఇ. వసుంధర (హైదరాబాద్)
2458 : కె.వి. భద్రయ్య (హైదరాబాద్)
2482 : ఎం.కామేశ్వరమ్మ (విశాఖ)
2495 : జి.వి.ఎస్.ఎస్. రావు (ముంబయ్)
2502 : కె. దుర్గాబాయి (జగదల్‌పూర్)
2564 : డి.జె. కుమారి (హైదరాబాద్)
2580 : కె. మురారి (చెన్నయ్)
2592 : ఎ.వి. సుబ్బారావు (హైదరాబాద్)
2595 : కె.వి. ప్రసాద్ (హృషీకేష్)
2606 : వారణాసి నాగలక్ష్మి (హైదరాబాద్)
2662 : యు.పి. శాస్త్రి (విజయవాడ)
2672 : పి.వి. రమణప్రసాద్ (హెదరాబాద్)
2673 : జె. సరోజ (హైదరాబాద్)
2679 : ఎం. రమేష్ (విశాఖ)
2763 : నెహ్రూ వి రాయప్రోలు (విశాఖ)
2767 : టి.ఎస్.ఎ. కృష్ణమూర్తి (మదనపల్లి)
2789 : మండా హేమలత (హైదరాబాద్)
2818 : ఎల్. ప్రేమసాగర్ (విశాఖ)
2850 : రాందాస్/పుష్పాంజలి జి (హైదరాబాద్)
2865 : కె.వి.ఆర్.రావు/రాజ్యశ్రీ (హెదరాబాద్)
2883 : వి. ప్రసూన (ఖాజీపేట్)
2933 : జె. సమతా శ్రీకాంత్ (బెంగుళూరు)
2961 : జి. శోభారాణి (బెంగుళూరు)
3011 : ఎన్. నీరజ (ముంబయ్)
3020 : ఆర్. హైమవతి (హైదరాబాద్)
3021 : అనపర్తి పద్మావతి (బొబ్బిలి)
3044 : ఎన్.బి.కె. మూర్తి (నవీ ముంబయ్)
3057 : విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటి (వి)
3060 : కె. రవీంద్రనాథ్ టాగోర్ (హైదరాబాద్)
3076 : వై. రాజ్యలక్ష్మి (హైదరాబాద్)
3087 : ఎస్. విమల (హైదరాబాద్)
3113 : లలిత ఘంటసాల (పూణే)
3120 : సి. రేణు (సికింద్రాబాద్)
3143 : బెడదకోట పద్మావతి (హైదరాబాద్)
3189 : జి.హెచ్.వి. ప్రసాద్ (నెల్లూరు)
3195 : కె. శివరామప్రసాద్ (ముంబయ్)
3201 : అచ్యుతుని మురళీకృష్ణ (కోఛి)
3212 : కె.వి.ఎల్. నరసింహారావు (హైదరాబాద్)
3215 : పి. భాగ్యలక్ష్మి (గూడూరు)
3218 : ఎమ్. నాగమణి (చెన్నయ్)
3219 : ఎస్. ప్రమీలాదేవి (హనుమకొండ)
3231 : వి.ఎస్. మూర్తి (భీమవరం)
3244 : ఎస్. జానకీ సుబ్రహ్మణ్యం (హైదరాబాద్)
3246 : వై. శ్రీలక్ష్మి (హైదరాబాద్)
3251 : డి.వి. రామారావు (హైదరాబాద్)
3285 : సి. రాధాకుమారి (నెల్లూరు)
3297 : సి.ఎన్. స్వామి (బెంగుళూరు)
3301 : ఐ.ఎస్.ఎస్.హెచ్. ప్రసాద్ (న్యూ ఢిల్లీ)
3330 : కె. పుండరీకాక్షుడు (హైదరాబాద్)
3343 : పి.ఎస్. రావు (నవీ ముంబయ్)
3344 : ఎమ్.ఆర్. రావు (హైదరాబాద్)
3375 : పి. సత్యవతి (విజయవాడ)
3388 : వై. హర్షవర్ధనరావు (హైదరాబాద్)
3402 : కె. విమలాదేవి (జనగావ్)
3405 : వి. ఆర్. కాలేజి (నెల్లూరు)
3410 : కె. విజయభాస్కరరావు (హైదరాబాద్)
3438 : వి. బాలకృష్ణ (హైదరాబాద్)
3443 : ఎ. మురళి ముకుంద్ (హైదరాబాద్)
3445 : సి.ఎస్. శాస్త్రి (సికిందరాబాద్)
3452 : వై. కృష్ణమూర్తి (విశాఖ)
3453 : కె. సుభా రఘునాధ్ (ముంబయ్)
3456 : ఎన్. కల్యాణి (విశాఖ)
3465 : వి. నిర్మల (హైదరాబాద్)
3468 : కె. శరత్‌చంద్ర (హైదరాబాద్)
3473 : వై. మైధిలీ కుమారి (హైదరాబాద్)
3479 : కె. సీతారామమోహనరావు (నాందేడ్)
3494 : ఎం.డి.వి.బి. వరప్రసాద్ (హనమకొండ)
3498 : సిహెచ్.ఎస్. సీత (హైదరాబాద్)
3511 : డి. గిరిధర్ (సికింద్రాబాద్)
3512 : టి.సిహెచ్. హనుమాన్‌రావు (సికింద్రాబాద్)

## చందాదారులారా మీ ఫోన్ నెంబరు ?... దయచేసి తెలియజేయండి!

2018లో ప్రచురింపబడే 'రచన'లను కొరియర్ ద్వారా పంపాలన్న ఆలోచనలో ఉన్నాము. దానికి ఫోన్ నెం. తప్పనిసరి అన్న విషయం అందరికీ తెలిసిందే! ఆ కారణంగా ఇదివరలో ఫోన్ నెం. తెలియజేయని చందాదారులందరూ వారి ఫోన్ నెంబరు ఇ-మెయిల్/ఫోన్/ఉత్తరం ద్వారా వీలైనంత త్వరగా తెలియజేయవలసిందిగా కోరుతున్నాము.

– సంపాదకుడు

3516 : కె.వి.ఎస్. శ్యామ్‌సుందర్ (హైదరాబాద్)
3519 : సి. రామమూర్తి (హైదరాబాద్)
3522 : బి. శ్రీనివాసులు (చెన్నయ్)
3530 : మద్దాలి ఎస్.కె.సి.జె. నెహ్రూ (భువనేశ్వర్)
3531 : జి. ఉమారావు (కాకినాడ)
3532 : పన్నాల పార్థసారథి (హైదరాబాద్)
3536 : ప్రిన్సిపాల్, వై.ఎన్. కాలేజి (నరసాపురం)
3536 : శశి సారది (సికింద్రాబాద్)
3545 : వల్లభాపురం జనార్దన (మహబూబ్‌నగర్)
3547 : ఎస్.వి. ప్రసాద్ (కాకినాడ)
3551 : వై.యస్. ప్రకాష్ (బినా : మ.ప్రదేశ్)
3554 : పి. శారదాంబ (హైదరాబాద్)
3560 : కె. రేవతి (హైదరాబాద్)
3579 : పి. సురేంద్ర (చెన్నయ్)
3580 : ఎమ్.ఎస్. రామకృష్ణ (హైదరాబాద్)
3589 : కొండపల్లి వీరరాఘవరెడ్డి (విజయవాడ)
3591 : డి. లక్ష్మణరావు (విశాఖ)
3602 : డి. అశోక్ కుమార్ (విజయవాడ)
3617 : సీనియర్ సిటిజెన్స్ వెల్ఫేర్ అసో.(ఏలూరు)
3631 : కె. నాగవాణి (సికింద్రాబాద్)
3632 : పి. సత్యనారాయణ (విశాఖ)
3633 : సి. సుష్మ (న్యూ ఢిల్లీ)
3635 : జె.బి. గుప్తా (ముంబయ్)
3637 : ఎం. ఉదయలక్ష్మి (కరీంనగర్)
3639 : శింగరాజు రవీంద్ర (నందిగామ)
3642 : ఐ.పి. సుహాసిని (చెన్నయ్)
3643 : అమిరపు సీతారాం (బెంగుళూరు)
3644 : పి.వి.వి. సరస్వతి (హైదరాబాద్)
3645 : ఎస్. కృష్ణమూర్తి (బెంగుళూరు)
3647 : అల్లూరి సీతారామరాజు లైబ్రరీ (విజయవాడ)
3648 : సి.ఎస్. రావు (చండీఘడ్)
3652 : వరలక్ష్మి (హైదరాబాద్)
3653 : మండవ కృష్ణచంద్ (విజయవాడ)
3654 : బి. శశికుమార్ (హైదరాబాద్)
3655 : ఏలూరి సుమతి (బెంగుళూరు)
3656 : ఎన్. రమాదేవి (స్టేషన్ ఘన్‌పూర్)
3657 : సి.వి.ఎన్. భగవాన్ (హైదరాబాద్)
3658 : న్యాయపతి శ్రీనివాస్ (అణుపురం)
3666 : సైదు ధనలక్ష్మి (హైదరాబాద్)
3668 : ఐ.ఆర్.సి.టి.సి. – ఎస్.సి. (సికింద్రాబాద్)
3668 : వెంకట్ చల్లా (న్యూ ఢిల్లీ)
3671 : మల్లాది లక్ష్మి (సికిందరాబాద్)
3672 : వె. ఉషాకిరణ్ (ఆగ్రా)
3678 : ఎమ్. రాజరాజేశ్వరీదేవి (విజయవాడ)
3681 : ఎ. సుధాకర్ (హనమకొండ)
3682 : ఎన్. శశిధర్ (పూణే)
7013 : ఆర్.వి. చలపతిరావు (చంద్రపూర్)
7014 : జనార్ధన్ అంబల్ల (ముంబయ్)
7048 : జలంధర (చెన్నయ్)
7054 : డి.ఎల్.ఎన్. రావు (బెంగుళూరు)
7056 : రమా ప్రభాకర్ అరికిరేవుల (హైదరాబాద్)
7057 : ఎమ్. నాగేంద్రమ్మ (హైదరాబాద్)
7058 : జె. గిరిజా శాస్త్రి(సికింద్రాబాద్)
7085 : చాగంటి గౌరీనాధ్ (హైదరాబాద్)
7095 : ఎన్. రవీంద్రనాధ్ (హైదరాబాద్)
7110 : బి. నాగరాజారావు (చెన్నయ్)
7127 : వాసా ప్రభావతి (హైదరాబాద్)

✪

బాపిస్టుల కోసం

బాపిస్టుల సహకారంతో

బాపిస్టు తయారించిన

బాపు

ఉత్తర రచన

## తొమ్మిది 'రచన' సంచికల నవరత్నమాలిక

2014 అక్టోబరు-నవంబరు నుంచి 2015 ఆగస్టు వరకూ 'రచన' తొమ్మిది సంచికలను "బాపు ఉత్తర రచన" స్పెషల్‌గా వెలువరించడం జరిగింది.

ఈ ప్రత్యేక రచనలలో...

- అభిమానులకు, ఆత్మీయులకు బాపు రాసిన నవరసభరితమైన ఉత్తరాలున్నాయి.
- ఇంతవరకు ఎక్కడా కనిపించని బాపు రేఖాచిత్రాలు, వర్ణచిత్రాలు కనిపిస్తాయి.
- అలనాటి మన బాపుని రమణీయంగా స్మరింపచేసే కబుర్లూ ఉన్నాయి.

ఈ సెట్ మీ లైబ్రరీలో ఉంటే బాపురమణ కొంచంగా మీతో ఉన్నట్టే!

ఇవి బాపు ఇస్టుల సహకారంతో తయారైన విశిష్ట సంచికలు!

ఈ నవరత్నమాలిక మొత్తం వెరసి 1388 పుటలు.

ఈ తొమ్మిది 'రచన' సంచికల నవరత్నమాలిక కావల్సిన వారు ` 550/- పంపితే రిజిష్టరు పోస్టులో పంపుతాం.

పోస్టల్ ఖర్చులు మావే! వి.పి.పి. పద్ధతి లేదు.

మల్టీ-సిటీ చెక్/డిడి టు బి డ్రాన్ ఇన ఫేవర్ ఆఫ్ 'ఎమ్/ఎస్. రచన'

పేయబుల్ ఎట్ హైదరాబాద్ అండ్ సెంట్ టు :

1-9-286/2/పి, విద్యానగర్, హైదరాబాద్ - 500 044

స్వంతదారు. సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త : వై.వి.యస్.ఆర్.యస్. శాయి :: దూరవాణి : 27071500
చిరునామా : 'యద్లపాటివారి ఇల్లు' ; 1-9-286/2/పి, విద్యానగర్ ; హైదరాబాదు - 500 044
ముద్రణ : చరిత ఇంప్రెషన్స్, 1-9-1126/బి ; అజామాబాద్ ; హైదరాబాదు - 500 020

DATE OF PUBLICATION : 27-07-2017 :: DATE OF POSTING : 1st (or) 2nd of Every Month






ఈ సంపుటి ప్రచురణ గురించీ, రచనాభిమానులైన పాఠకులను పరోక్ష భాగస్వాములను చేయాలన్న సంకల్పం గురించీ ప్రకటించినప్పుడు ఆలోచన కేవలం 400 పేజీలలో పాతికేళ్ల 'రచన'ను అత్యంత క్లుప్తంగా గుదిగ్రుచ్చాలని. కానీ పని మొదలు పెట్టిన తర్వాతగానీ తెలిసిరాలేదు – అది ఏనుగును అగ్గిపెట్టెలో ఇమడ్చాలన్నంత అసాధ్య ప్రయత్నమని.

ఎలా, ఏమిటీ తరణోపాయం అని వ్యాకుల పడుతుండగా ఈ బృహత్ ప్రయత్నంలో పరోక్ష భాగస్వామ్యం తీసుకుంటూ రచనాభిమానులు 'ఇదిగో మేమున్నా' మంటూ అనూహ్యంగా స్పందించేరు.

ఆ కారణంగా 'అత్యంత క్లుప్తత' వల్ల అనేకానేక మంచి రచనలను ప్రక్కన పెట్టేయాల్సిన పరిస్థితి నుంచి ఆనందోత్సాహాలతో బయట పడడం జరిగింది. అప్పటిదాకా చేసిన పనిని ప్రక్కన పెట్టి 'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'ని సమగ్రంగా, సవివరంగా తయారించడానికి సరికొత్త ప్రణాళికను రచించడం జరిగింది. అలా ముందుకు సాగిపోతున్న కారణంగా విడుదలలో జాప్యం అనివార్యమైనా నిండుమనసుతో, 'ఏం పర్లేదు... మీ తృప్తి మేరకు తయారు చేయడానికి కావలసినంత సమయం తీసుకోండి... మీ నుంచి వచ్చే ఫలితం మీద మాకు ఎంతో నమ్మకముంది' అన్న చందాన చెప్పిన రచనాభిమానులకు వందనాలు! అందరి నమ్మకాన్నీ నిలబెట్టే విధంగా 'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'ని సమగ్రంగా తయారుచేసే పనిలో తలమునకలైఉన్నామని మనవి!

'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి' నాలుగు భాగాలుగా, దాదాపు 1600 పైచిలుకు పేజీలతో, 1/4 డెమి సైజులో, మంచి కాగితం మీద, వెలువరించడానికి సమాయత్తమవడం జరిగింది. బరువు దాదాపు **5** కేజీలు!

ఈ 'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'ని ప్రచురణలో భాగస్వామ్యం పొందిన వారికి మాత్రమే పరిమితం చెయ్యాలని కూడా అనుకుంటున్న విషయం సర్వవిదితం! ఇప్పటికీ రోజూ అభ్యర్ధనలు అందుతూనే ఉన్నాయి. ప్రతీ పనికీ ఒక ముగింపు ఉంటుంది గదా! అందుకే ఈ పథకం శ్రీ హేవిళంబి ఉగాది నాటికి పూర్తయినట్లు గమనించగలరు.

అయినా ఇక మీదట 'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి' కావాలనుకునేవారికి చిన్న వెసులుబాటు...

ప్రచురణలో భాగస్వామ్యం స్వీకరించిన వారి సంఖ్య నూటికి 8 అయినా, 98 అయినా సౌలభ్యం కోసం 100 కాపీలు ముద్రించడం జరుగుతుంది. ఆ కారణంగా ముద్రించే చివరి 100 కాపీలలో మరో 92గానీ 2గానీ కాపీల లభ్యత ఉంటుంది.

**ఈ ప్రతులకు కనీస మద్దతు ధర రు. 3,500/-** (కొరియర్ ఖర్చులతో కలిపి)**గా నిర్ణయించడం జరిగింది.**

**ఈ ప్రతులకు విదేశీ రచనాభిమానులకు కనీస మద్దతు ధర రు. 9,500/-** (కొరియర్ ఖర్చులతో కలిపి).

ఇంతకు ముందే భాగస్వాములైన విదేశీ చందాదారులు తామున్న చోటనే ఈ సంపుటి అందుకోవాలనుకుంటే వెంటనే సంప్రదించగలరు. లేదంటే ఇదివరలో తెలియబర్చిన వారి ఇండియా చిరునామాకు పంపగలము.

ఈమేరకు 'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'ని స్వంతం చేసుకోదల్చుకున్న వారు ముందుగా ఫోన్‌లో సంప్రదించి, ప్రతుల లభ్యత నిర్ధారించుకొని మాత్రమే సొమ్ము పంపగలరు.

విదేశీ చందాదారులు సొమ్మును కేవలం ఇక్కడి బ్యాంకు చెక్కు ద్వారానే పంపవలసి ఉంటుంది.

పూర్తి చిరునామా, ఫోన్ నెం., ఇ-మెయిల్ ఐడి తప్పనిసరిగా ఇవ్వాలి.

'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి' విడుదల తేదీ ప్రకటన కొరకు వేచి చూడగలరు.